
ట్రాన్స్‌జెండర్లతో కలెక్టర్


ఓటు వేసిన కలెక్టర్ దంపతులు


జ్యోతినగర్ సాధన స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటేసిన బండి సంజయ్ కుటుంబ సభ్యులు


కుటుంబ సభ్యులతో ఓటేసిన ఎమ్మెల్యే గంగుల కమలాకర్


ఓటేసిన ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, కౌశిక్ రెడ్డి, మేడిపల్లి సత్యం


కరీంనగర్ సప్తగిరి కాలనీ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు


కరీంనగర్ క్రిస్టియన్ కాలనీలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న వెలిచాల రాజేందర్‌రావు


రెడ్డిపెల్లిలో ఓటు హక్కు వినియోగించేందుకు క్యూలో నిలబడ్డ ప్రజలు

ఓటు వేసిన ట్రాన్స్ జెండర్

మొదటిసారి ఓటు వినియోగించుకున్న యువతి

పోలింగ్ ప్రశాంతం


కరీంనగర్ ముకరంపుర ఉర్దూ మీడియం స్కూల్ పోలింగ్ కేంద్రంలో క్యూలో ఉన్న వినోద్‌కుమార్


నగరంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరిన మహిళలు


శంకరపట్నం మండలం మొలంగూర్‌లో ఓటు హక్కును వినియోగించుకున్న వృద్ధురాళ్లు


ఈవీఎంలను అప్పజెప్పుతున్న పోలింగ్ సిబ్బంది

- 5 గంటల వరకు 67.67 శాతం నమోదు
- ఈవీఎంలలో అభ్యర్థుల భవితవ్యం నిక్షిప్తం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్, హుజూరాబాద్, మానకొండూర్, చొప్ప దండి, హుస్నాబాద్, సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా మొదటి రెండు గంటల్లో కేవలం 10.01శాతం పోలింగ్ నమోదైంది. 11 గంటల వరకు 26.14 శాతం, మధ్యాహ్నం 1 గంట వరకు 45.11, 3 గంటల వరకు 58.24శాతం, సాయంత్రం 5 గంటల వరకు 67.67 శాతం పోలింగ్ నమోదైంది. కరీంనగర్ నియోజక వర్గంలో 55.82 శాతం, చొప్పదండిలో 70.13 శాతం, వేములవాడలో 71.26 శాతం, సిరిసిల్లలో 69.58 శాతం, మానకొండూర్‌లో 71.11 శాతం, హుజూరాబాద్‌లో 68.67శాతం, హుస్నాబాద్ నియోజక వర్గంలో 73.63 శాతం పోలింగ్ నమోదయింది. అత్యధిక పోలింగ్ శాతం హుస్నాబాద్‌లో, అత్యల్పంగా కరీంనగర్‌లో 55.82 శాతం నమోదయింది.

● పోలింగ్‌కు ఎండదెబ్బ

ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో ఒంటి గంట నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓటు వేసేందుకు తక్కువ సంఖ్యలో ఓటర్లు రావడంతో పోలింగ్ కేంద్రాలు వెలవెలబోయాయి. ఈసారి అదనంగా గంట పెంచుతూ 6 గంటల వరకు ఎన్నికల కమిషన్ ఓటు వేసే అవకాశం కల్పించడంతో ఐదు గంటల నుంచి ప్రజలు ఓటు వేసేందుకు భారులు తీరారు. రాత్రి తొమ్మిదిగంటల వరకు కూడా పలు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు ఓటర్లు బారులు తీరారు. దీంతో పూర్తి స్థాయిలో ఎంత మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేది అధికారికంగా ప్రకటించలేదు.

● చెదురుమదురు సంఘటనలు..పలువురిపై కేసు నమోదు

పార్లమెంట్ ఎన్నికలకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పటిష్ఠ బందోబస్తును ఏర్పాటు చేయడంతో చెదురుమదురు సంఘటనలు మినహా ప్రశాంతంగా ఎన్నికలు జరిగాయి. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని కరీంనగర్, జమ్మికుంటతోపాటు పలు పోలింగ్ కేంద్రాల వద్ద పార్టీ కండువాలను ధరించి ప్రచారం చేయడంతో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ శ్రేణుల మధ్య వాగ్వాదాలు జరిగాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి వారిని చెదరగొట్టారు. వీణవంక మండలం చల్లూరులో బీజేపీ మండల అధ్యక్షుడు ఆదిరెడ్డి పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తుండగా పోలీసులు పట్టుకుని ఆయననుంచి 11 వేల రూపాయలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఇదే మండంలోని ఎలుబాక గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఉట్ల దేవయ్య ఓటర్లకు డబ్బులు పంపిణీ చేస్తుండగా పోలీసులు పట్టుకుని 14వేల రూపాయలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు.

● ఓటు హక్కు వినియోగించుకున్న ప్రముఖులు...

కలెక్టర్, పార్లమెంట్ ఎన్నికల అధికారి పమేల సత్పతి కుటుంబ సభ్యులతో పాటు నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జ్యోతినగర్‌లోని సాధన స్కూల్ పోలింగ్ కేంద్రంలో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తన సతీమణి, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. క్రిస్టియన్‌కాలనీలోని శ్రేయ వొకేషనల్ కాలేజీ పోలింగ్ కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు తన కుటుంబసభ్యులతో కలిసి ఇదే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ముకరంపురలోని ఉర్దూ మీడియం హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో తన సతీమణితో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మేయర్ వై సునీల్‌రావు భగత్‌నగర్‌లోని ప్రైవేట్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో తన సతీమణితో కలిసి ఓటు వేశారు. డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్ మంకమ్మతోటలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. హుస్నాబాద్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ నంబర్ 16లో రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబసభ్యులతో కలిసి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మానకొండూర్ మండలం పచ్చునూరులో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీణవంక మండలం కేంద్రంలో హుజురాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి ఓటుహక్కును వినియోగించుకున్నారు. గంగాధర మండలం మధురానగర్‌లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఓటు వేశారు.

● పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు

జిల్లా కేంద్రంలోని బ్రిలియంట్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోని 269 స్టేషన్‌లో కొద్దిసేపు ఈవీఎం మొరాయించింది. చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూరు, నవాబుపేట, సుందరగిరి గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించడంతో వాటి స్థానంలో వేరే ఈవీఎంలను ఏర్పాటు చేశారు. దీంతో అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. గన్నేరువరం మండల కేంద్రంలోని బూత్ నంబర్ 190 లో ఈవీఎం మొరయించడంతో గంటసేపు ఓటింగ్‌కు అంతరాయం కలిగింది. సైదాపూర్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని 207 పోలింగ్ బూత్‌లో ఈవీఎం పనిచేయకపోవడంతో వెంటనే అధికారులు మరొక ఈవీఎంను ఏర్పాటు చేసి పోలింగ్‌ను కొనసాగించారు. శంకరపట్నం మండలం మొలంగూర్ పోలింగ్ కేంద్రం 116లో 45 నిమిషాలపాటు ఈవీఎం పనిచేయలేదు. ఒకటి, రెండు చోట్ల కొద్దిసేపు ఈవీఎంలు పనిచేయకపోవడంతో అధికారులు అప్రమత్తమై వాటిని సరిచేశారు. మొత్తం 5,500 బ్యాలెట్ యూనిట్లు, 2743 కంట్రోల్ యూనిట్లు, 3077 వీవీ ప్యాట్లను పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటు చేశారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఐదు చొప్పున మొత్తం 35 మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మకమైనవిగా గుర్తించిన 1,012 పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్టింగ్ నిర్వహించారు.


పోలింగ్ కేంద్రంలో కలెక్టర్

● పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి...

జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల, వాణినికేతన్ డిగ్రీ కళాశాల, ముకరంపురలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించి పోలింగ్ సరళి, ఏర్పాట్లను పరిశీలించారు. చొప్పదండిలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, మానకొండూర్‌లో అదనపు కలెక్టర్ లక్ష్మికిరణ్, కరీంనగర్‌లో ఆర్డీవో కె మహేశ్వర్, హుజూరాబాద్‌లో ఆర్డీవో రమేష్‌బాబు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.

● సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ల పరిశీలన


కరీంనగర్‌లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న సీపీ అభిషేక్ మొహంతి

కరీంనగర్ క్రైం: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించిన పోలింగ్ ప్రక్రియ శాంతియుతంగా జరిగేలా పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశామని సీపీ అభిషేక్ మొహంతి తెలిపారు. కమిషనరేట్ వ్యాప్తంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సప్తగిరి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రం వద్ద సీపీ మీడియాతో మాట్లాడుతూ ఓటర్లు నిర్భయంగా తమ ఓటుహక్కును వినియోగించుకునేందుకు శాంతియుత వాతావరణం కల్పించే విధంగా కమిషనరేట్ వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశామన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా 144 సెక్షన్ అమలు చేశామన్నారు. మొబైల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను, రూట్ పార్టీలను ఏర్పాటు చేసి నిరంతరం భద్రతను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

కరీంనగర్ ఓటర్లకు ధన్యవాదాలు

• మంత్రి పొన్నం ప్రభాకర్



పొన్నం ప్రభాకర్

కరీంనగర్ అర్బన్, మే 13: కరీంనగర్ ఓటర్ల ఆశీర్వచనంతో కరీంనగర్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలవబోతున్నారని, ఓటర్లకు దన్యవా దాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్ సోమవారం రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 200 యూనిట్లు పొందిన ఉచిత ఓటర్లుకు, ఆర్టీసీలో ప్ర యాణం చేసిన మహిళా ఓటర్లుకు, రూ.500కు గ్యాస్‌సిలిండర్లు లబ్ధి పొందిన ఓటర్లుకు, భవిష్యత్తులో ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని ఆకాంక్షించిన ఓటర్లుకు, 4 వేల రూపాయలు పెన్షన్ వసాయని ఆకాంక్షించిన ఓటర్లుకు, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ ఆకాంక్షించిన ఓటర్లుకు, రిజర్వేషన్లు ఎత్తివేస్తారని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓటర్లకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. వైశ మ్యాలు దూరంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ సరైనదని భావిం చి కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చిన బడుగు, బలహీన వర్గాలకు ప్రత్యేక ధన్యవాదాలని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు గెలుపు కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. హుస్నాబాద్, హుజూరాబాద్, మానకొండూర్, కరీంనగర్, చొప్ప దండి, వేములవాడ, సిరిసిల్ల ఓటర్లకు ధన్యవాదాలన్నారు.

గిరిజన గ్రామాల్లో వెల్లివిరిసిన చైతన్యం

- ఆదర్శంగా నిలిచిన చిన్నకొల్వాయి
- మధ్యాహ్నంలోగానే వందశాతం పోలింగ్ నమోదు
- సిబ్బందికి ఫోన్‌లో కలెక్టర్ అభినందన



చిన్నకొల్వాయి గ్రామం

బీర్‌పూర్, మే 13: జగిత్యాల జిల్లాలోని మారుమూల గిరిజన గ్రామంలో చైతన్యం వెల్లివిరిసింది. అంతగా అక్షరాస్యత కూడా లేని గిరిజనులు తమ ఓటు హక్కు వినియోగించుకుని మధ్యాహ్నం 12 గంటలకే పోలింగ్ 100 శాతం నమోదు చేశారు. బీర్‌పూర్ మండలం న్నకొల్వాయి గ్రామంలో 165 మంది జనాభాకు గాను 94 మంది మహిళలు, 71 మంది పురుషులు ఉన్నారు. వీరిలో పురుషుల ఓటర్లు 45 కాగా మహిళలు 65 వీరంతా వ్యవసాయం చేస్తూ జీవిస్తారు. సోమ వారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ఉదయం 7గంటల నుండి పోలింగ్ కేంద్రానికి చేరుకుని తమ ఓటు హక్కు వినియోగించుకుని సమాజానికి ఆదర్శంగా నిలిచారు. మారుమూల గిరిజన గ్రామంలో మధ్యాహ్నంవరకే పోలింగ్ 100శాతం నమోదు కావడం పట్ల జిల్లా కలెక్టర్ ఫోన్ ద్వారా ఎన్నికల సిబ్బందిని ప్రశంసించినట్లు సమా చారం. అదేవిధంగా ఎన్నికల సెక్టర్ అధికారి చెక్క నాయక్, రూట్ ఆఫీసర్ రాజు కుమార్, కార్యదర్శులు ముద్దం విజయ, నారాయణ, అంగన్‌వాడీ టీచర్ బేరా యశోధ, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

- ఓటు కోసం 1,300 కిలోమీటర్ల ప్రయాణం

చిన్నకొల్వాయి గ్రామానికి చెందిన కోట్నాక శ్రీను హరిప్రియలు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సిరికోల్ జిల్లాలో ఓ మైనింగ్ కంపెనీలో డ్రైవర్‌గా పని చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయడం కోసం భార్య హరిప్రియ తో కలిసి 1,300 కిలోమీటర్లు ప్రయాణించి వచ్చి ఓటు వేశాడు. ఇంతగా ఇబ్బందితో ఎందుకు వచ్చారని అడుగగా గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేయ లేక పోయామని అందుకు చాలా బాధగా అనిపించి వచ్చామని వివరిం చారు. అలాగే గ్రామానికి చెందిన కోట్నాక తిరుపతి, చిక్రం బుచ్చి రాములు కూడా హైదారాబాద్ నుంచి ఓటు వేయడానికి రావడం విశేషం.



మధ్యప్రదేశ్ నుంచి వచ్చిన దంపతులు



మొదటిసారి ఓటు వేసిన యువతులు

రోడ్డుపై విరిగిపడిన చెట్టు కొమ్మ

- తొలగించిన పోలీసులు

ఎండపల్లి, మే 13: ఇటీవలే కురిసిన చిరుజల్లు వర్షానికి, ఈదురు గాలులకు మండం లోని శానబండ గ్రామంలో నడిరోడ్డుపై చెట్టు కొమ్మ విరిగి పడింది. ఎన్నికల విధులలో భాగంగా శానబండ వెళతున్న పోలీసులు తమ వాహనాన్ని ఆపి స్వయంగా పోలీసులు కొమ్మను పక్కకు తీసేసి గ్రామంలోకి వెళ్లారు. పోలీస్ సేవే కాకుండా సమాజ సేవ చేయడం పట్ల అటు నుండి వెళతున్న ప్రయాణికులు ఫోటో తీసి గ్రామాలలోని సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారింది. వీరిని గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంధి వేణు, కిరణ్, తిరుపతి పాల్గొన్నారు.



చెట్టు కొమ్మను తొలగిస్తున్న పోలీసులు

బీజేపీ కార్యకర్తపై దాడి

కథలాపూర్, మే 13: మండలంలోని చింతకుంటలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ చోటు చేసు కుంది. ఎస్సై నవీన్ కథన ప్రకారం...పోలింగ్ జరుగు తున్న సమయంలో గ్రామం నుంచి వాహనంలో బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను తరలిస్తుండగా బీజేపీ కార్యకర్త నేతుల మల్లేశం అభ్యంతరం తెలిపాడు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేశంను కొట్టడంతో పాటు టాటా ఏస్ వాహనం ఎక్కించారు. దీంతో మల్లేశం కాలు విరిగింది. వెంటనే చికిత్స నిమిత్తం కోరుట్ల ఆసుపత్రికి తరలించగా అక్కడి నుంచి కరీంనగర్ పంపించామన్నారు. ఎన్నికల నిబంధనలు అతిక్రమించడంతో పాటు దాడి చేసి న ఘటనలో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. బాధితుడి కుటుంబాన్ని బీజేపీ నాయకుడు చెన్నమనేని వికాస్‌రావు సాయంత్రం పరామ ర్శించారు.

యువకుడిపై కేసు నమోదు

ఇబ్రహీంపట్నం, మే 13: మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన జయరాజ్ అనే యువకుడు ఓటు వేస్తు సెల్ఫీ దిగాడు. గ్రామంలోని 8వ నెంబర్ పోలింగ్ బూత్‌లో ఓటు వేసేందుకు వెళ్లి సెల్ఫీ దిగినట్లు అధికా రులు గుర్తించారు. వెబ్ కెమెరాలను గుర్తించి పోలింగ్ సిబ్బంది ఉన్నతిధికారులకు చెప్పారు. యువకుడి నుంచి సెల్‌ఫోన్‌ను అధికారు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై పోలీస్‌లు కేసు నమోదు చేశారు.

యువకులు, మహిళలపై ఇన్‌చార్జి ఎస్సై లాఠీచార్జి



స్థానికులపై లాఠీచార్జి చేస్తున్న ఎస్ఐ రమేష్

ఎల్లారెడ్డిపేట, మే 13: పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో విధులు నిర్వ హిస్తున్న ఇన్‌చార్జి ఎస్సై అల్లం రమేశ్ ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్ నగర్‌లో సోమవారం అత్యుత్సాహం ప్రదర్శించారు. నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రానికి దూరంగా ఉన్న ఇళ్ల వద్దకు వెళ్లి బయట నిలబడిన యువకులు, మహిళలపై ప్రతాపం చూపారు. దుకాణాలు మూసి వేయా లంటూ హంగామా సృష్టించారు. ఎస్సీ కాలనీలోకి దూసుకెళ్లి యువకులు రొడ్డ మహేశ్, వేములవాడ పూర్ణచందర్‌తోపాటు మహిళలను లాఠీతో కొట్టారు. మహేశ్ కాలుపై వాతలు తేలాయి. కేంద్రానికి దూరంగా ఉన్న వంగ మల్లారెడ్డి ఇంటి వద్దకెళ్లి ఇక్కడేం చేస్తున్నావంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇళ్లు తనదేనని చెప్పిన వినకుండా ఆధార్ కార్డు తీసుకురమ్మ న్నారు. ఆధార్ కార్డును చూపితే లాక్కొని అసభ్యపదజాలంతో దూషిం చారు. దీంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. ఎస్సై రమేశ్ తీరుపై స్థానికులు, మహిళలు తిరగబడ్డారు. అకారణంగా చితకబాదా రంటూ నిలదీశారు. ఎస్సైకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు అక్కడకు చేరుకు న్నారు. పోలింగ్ కేంద్రాలకు దూరంగా ఉన్న ఎందుకు కొడుతారని పోలీ సులను నిలదీశారు. సీఐ శ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ రమాకాంత్ అక్కడికి చేరుకొని ఎస్సై రమేశ్‌ను అక్కడినుంచి పంపించారు. న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు వెళ్లిపోయారు. ఎస్సై తీరుపై బాధితుడు మహేశ్ ఎస్పీ అఖిల్‌మహాజన్‌కు ఫిర్యాదు చేసినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపి, స్థానిక నాయకులు తెలిపారు.



ఎస్ఐతో వాగ్వాదానికి దిగిన నాయకులు, స్థానికులు



బోనాలతో తరలివెళ్తున్న భక్తులు

గోరంటాలలో ఎల్లమ్మ సిద్దోగం ఉత్సవాలు

గంబీరావుపేట, మే 13: గంబీరావుపేట మండలం గోరంటాల గ్రామంలో స్థానిక గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ సిద్దోగం ఉత్సవాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. సోమవారం నుంచి మంగళవారం వరకు కార్యక్రమాలు కొనసాగనున్నాయి. సోమవారం పుట్టకు ధని పోయడంలో భాగంగా బోనాలను ఊరేగింపుగా తీసు కెళ్లారు. ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. సోమవా రం రాత్రి ఎల్లమ్మకు బోనాలను సమర్పించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

మొలకెత్తిన ధాన్యం .. అన్నదాతల ఆందోళన

ఎల్లారెడ్డిపేట, మే 13: కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం వర్షాలకు మొలకెత్తడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. కొనుగో ళ్లలో నెలకొంటున్న జాప్యంతో కేంద్రాల వద్ద రోజుల తరబడి ఎదురుచూ స్తున్న కర్షకులకు వర్షం మరో సమస్యగా మారింది. ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి గత నెల 22న రైతు సంకూరి శంకర్ ధాన్యం తీసుకొచ్చారు. 17 శాతం తేమ నిబంధన ఉండటంతో వడ్లు ఆరబెట్టారు. ఈ క్రమంలో ఇటీవల కురిసిన వర్షంతో ధా న్యం తడిసిపోయి మొలకెత్తింది. మొలకెత్తిన ధాన్యాన్ని వేరు చేసి ఆరబెట్టేం దుకు అష్టకష్టాలు పడాల్సి వస్తోందని రైతు శంకర్ వాపోయాడు. సుమారు 20 మంది రైతులకు సంబంధించిన ధాన్యం తడిసి పోయి మొలకలు వచ్చా యని తెలిపాడు. కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరుతున్నారు.



రాజన్నపేటలో మొలకెత్తిన ధాన్యం


సుల్తానాబాద్ మండలం గర్రెపల్లిలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


కేశవపట్నంలోని మహిళా మోడల్ కేంద్రంలో...


వీణవంక పోలింగ్ కేంద్రంలో మహిళల క్యూ


కరీంనగర్‌లోని ముఖరంపుర ఉర్దూ మీడియం పాఠశాలలో

వెల్లువెత్తిన

ఓటరు చైతన్యం

పార్లమెంట్ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు ఉత్సాహంగా తరలివచ్చి ఓటుహక్కు వినియోగించుకున్నారు. యువత ఓటు వేయడానికి ఆసక్తి చూపించారు. మొదటి రెండు గంటల్లో మందకొడిగా ఓటింగ్ జరుగగా, 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటర్లు బారులు తీరి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆ తర్వాత ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో చాలా చోట్ల ఓటర్లు లేక పోలింగ్ కేంద్రాలు వెలవెలబోయాయి. తిరిగి సాయంత్రం 4 గంటలనుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు.



పెగడపల్లి మండలం ఆరవెల్లిలో మొదటిసారి ఓటు వేసిన యువత


సిరిసిల్లలో ఓటు వేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు


రాయికల్‌లో మొదటి సారి ఓటు వేసిన యువతులు


ఇల్లందకుంట మండలం మర్రివానిపల్లెలో వృద్ధురాలు..


కల్యాశ్రీరాంపూర్‌లో వికలాంగుడిని వీల్‌చైర్‌లో తీసుకువస్తున్న తహసీల్దార్ జాహెద్‌పాషా


మల్యాలలో వృద్ధురాలిని పోలింగ్ కేంద్రానికి తీసుకువస్తున్న సిబ్బంది


గోదావరిఖనిలో ఓటు వేసిన ట్రాన్స్‌జెండర్లు


కరీంనగర్‌లో తొలిసారి ఓటు వేసిన యువతులు



కరీంనగర్‌లో బారులు తీరిన ఓటర్లు



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో మహిళా పోలింగ్ కేంద్రం


మెట్‌పల్లి మండలంలోని ఏఎస్‌ఆర్‌తండాలోని ట్రైబల్ మోడల్ కేంద్రం

కాంగ్రెస్ అభ్యర్థిపై ఫిర్యాదు

కరీంనగర్ క్రైం/భగత్‌నగర్,మే 13: కరీంనగర్ నియోజక వర్గం కాంగ్రెస్ అభ్యర్థిపై బీజేపీ నాయకుడు, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఈవీ ఎంలో నాల్గవ నెంబర్ కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు 4వ నెంబర్ గల టీషర్టులు ధరించి పోలింగ్ కేంద్రాల వద్ద ప్రచారం నిర్వహించారన్నారు. ఎన్నికల నియామవళిని ఉల్లంఘించిన కాంగ్రెస్ అభ్యర్థిపై చర్యలు చేపట్టాలని బోయినపల్లి ప్రవీణ్‌రావు అన్నారు. బీజేపీ నాయకుల ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుపై ఎన్నికల నియామవళి ఉల్లంఘనపై ఎన్నికల కేసు నమోదు చేశారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

ఎల్లారెడ్డిపేట, మే 13: ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లి శివారులోని కొత్తకుంట చెరువులో చేపల వేటకు వెళ్లి ఈ నెల 12న గల్లంతైన ఆలకుంట రాజు (35) మృతదేహం సోమవారం లభించినట్లు పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపారు. గొల్లపల్లికి చెందిన రాజు కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుండేవాడు. ఆదివారం రాత్రి అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తితో కలిసి గ్రామ శివారులోని కొత్తకుంట చెరువులో చేపలకు వేటాకు వెళ్లి గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు, కుటుంబ సభ్యులు, స్థానికులు అదే రోజు రాత్రి గాలింపు చేపట్టారు. చీకటి ఉండడం.. వర్షం పడుతుండడంతో గాలింపునకు ఆటంకం ఏర్పడింది. సోమవారం ఉదయం కొత్తకుంట చెరువులో రాజు శవమై తేలాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

హుజూరాబాద్‌రూరల్, మే 13: మండలంలోని రాంపూర్ గ్రామంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాష్ట్రం పశ్చిమ చంపార జిల్లాకు చెందిన సంజీవ్ మిశ్రా(49) అనే వ్యక్తి సీడ్ కంపెనీలో ప్రొడక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం ఉదయం 6 గంటలకు వృత్తిలో భాగంగా జమ్మికుంట మండలం నగురం గ్రామానికి ద్విచక్ర వాహనంపై మరో వ్యక్తితో కలిసి వెళ్లాడు. తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో రాంపూర్ గ్రామంలోని హుజూరాబాద్-జమ్మికుంట ప్రధాన రహదా రిపై ద్విచక్ర వాహనంపై అదుపు తప్పి డివైడర్‌ను కొట్టి కిందపడిపోయాడు. స్థానికులు వెంటనే ఆయనను హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

అమ్మవారి ఆశీస్సులు తీసుకుని.. అమ్మతో కలిసి

● ఓటు హక్కు వినియోగించుకున్న బండి సంజయ్‌కుమార్

భగత్‌నగర్, మే 13: మహాశక్తి అమ్మవారి ఆశీస్సులు... అమ్మతో కలిసి నగరంలోని జ్యోతినగర్‌లోని 174 పోలింగ్ కేంద్రంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌కుమార్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం నగరంలోని మహాశక్తి దేశాలయంలో సతీసమేతంగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హంపి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి ఆశీస్సులు తీసుకుని తల్లితో కలసి, కుటుంబ సభ్యులతో పాటు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

● పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన బండి

కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలోని పలు పోలింగ్ బూత్‌ల్లో ఓటింగ్ సరళిని పరిశీలించారు. నగరంలోని కిసాన్‌నగర్ కేంద్రం వద్ద ఓటర్లకు అభివాదం చేశారు. మానకొండూర్, వీణవంక, జమ్మికుంట, హుజూరాబాద్, సైదాపూర్, హుస్నాబాద్, చిగురుమామిడి, సిరిసిల్ల, వేములవాడలో ఓటింగ్ సరళిని పరిశీలించారు.


విద్యారణ్య భారతి స్వామి ఆశీస్సులు తీసుకుంటున్న బండి సంజయ్ దంపతులు

అనుమానాస్పద స్థితిలో గొర్రెలు మృతి

రాయికల్, మే 13: మండలంలోని అయోధ్య గ్రామంలో యాదవ కులస్థులకు చెందిన 20 గొర్రెలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాయి. గ్రామానికి చెందిన ఒర్రె గంగమల్లయ్య, ఒర్రె రమేష్, ఒర్రె గంగరాజం దినసరి వృత్తిలో భాగంగా గొర్రెలు, మేకలను మేపుతుంటారు. ఈ క్రమంలో గొర్రెలు కొన్ని గంటల వ్యవధిలోనే అనుమానాస్పదంగా కిందపడి కొట్టుకుని మృతి చెందినట్లు గొర్రెల యాజమానులు తెలిపారు. పశువైద్యాధికారి శ్రీనివాస్‌కు సమాచారం అందించగా మృతిచెందిన గొర్రెలకు పంచనామా నిర్వహించి క్రిమిసంహారక మందులు తిని మరణించినట్లు తెలిపారు. ఈ క్రిమి సంహారక మందులు వన్యప్రాణులను వేటాడేందుకు పెట్టినవిగా స్థానికులు భావిస్తున్నారు. కాగా గ్రామానికి చెందిన ఒర్రె గంగ మల్లయ్యకు చెందిన 12 గొర్రెలు, మేకలు, ఒర్రె రమేష్‌కు చెందిన నాలుగు గొర్రెలు, ఒర్రె గంగరాజంనకు చెందిన నాలుగు గొర్రెలు మృతి చెందాయి. సుమారు రూ.3 లక్షలకు పైగా ఆర్థికంగా నష్టపోయని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని తాజా మాజీ సర్పంచ్ ఎడమల జీవన్‌రెడ్డి, యాదవ సంఘం మండల అధ్యక్షుడు వాసరి రవి యాదవ్ కోరారు.

అంజన్న నిత్యాన్నదానంకు రూ.లక్ష విరాళం


విరాళం అందజేస్తున్న భక్తులు

మల్యాల, మే 13: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిదానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానంకు స్వామి వారి భక్తులు సోమవారం రూ.లక్ష విరాళం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన డి.కృష్ణ వారి కుమారుడు అంజన్ ఈ విరాళంను అన్నదాన విభాగం ఇన్‌చార్జీ రాజేందర్ రెడ్డికి అందించారు. భక్తులు కొండగట్టులో నిర్వహిస్తున్న నిత్యన్నదాన పథకంకు విరివిగా విరాళాలు అందించాలని ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు కోరారు.

ఓటు వేసే వీడియో సోషల్ మీడియాలో వైరల్

● ఇద్దరిపై కేసు నమోదు

జగిత్యాల టౌన్, మే 13: ఎంపీ ఎన్నికల పోలింగ్ సమయంలో ఓటు వేసి వీడియో తీసి ఈవీఎంతో పాటు బ్యాలెట్ పేపర్ కనబడే విధంగా సోషల్ మీడియాలో వైరల్ చేసిన ఇద్దరిపై జగిత్యాల టౌన్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పట్టణంలోని ఖిలాగడ్డకు చెందిన నదీమ్, సమీర్ అనే వ్యక్తులు ఈ చర్యకు పాల్పడ్డట్లు ఎఫ్ఎస్‌టీ టీం ఇన్‌చార్జి కుమార స్వామి గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

నృసింహ నవరాత్రోత్సవాలు ప్రారంభం


స్వామివారలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ధర్మపురి, మే 13: ధర్మపురి క్షేత్రంలో నృసింహ నవరాత్రోత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఉదయం 5-30 గంటలకు అర్చకులు మంగళ వాయిద్యాలు వెంటరాగా గోదావరి నదికి బయలుదేరి వెళ్లారు. గోదావరి నదిలో పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి బిందె తీర్థం తీసుకువచ్చారు. ఉదయం 6-30 గంటలకు ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ, పాలెపు ప్రవీణ్‌కు మార్ శర్మ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య అర్చకులు స్వస్తి పుణ్యాహవచనం, రుత్విక్వరణం, కలశ స్థాపన, స్వామివారలకు పంచోపనిషత్తులచే అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఐదు గంటలకు సహస్ర కలశ స్థాపన, నవగ్రహ, యోగినివాస్తు, క్షేత్ర పాలక స్థాపనలు, అర్చనాది ఆరాధన, హారతి పూజలు నిర్వహించారు.


బిందె తీర్థం తీసుకువస్తున్న అర్చకులు

చెట్టును ఢీకొట్టిన కారు : ముగ్గురికి గాయాలు

జమ్మికుంట రూరల్, మే 13: జమ్మికుంట మండలం తనుగుల గ్రామ మూల మలుపు వద్ద ఓ కారు చెట్టును ఢీకొన్న సంఘటనలో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. కాల్వశ్రీరాంపూర్ మండలం బేగంపేటకు చెందిన శ్రీనివాస్, రమ దంపతులు తమ కుమార్తెతో కలిసి ఓటు వేసేందుకు కారులో వరంగల్ నుంచి స్వగ్రామానికి వెళుతున్నారు. మార్గ మధ్యలో తనుగుల గ్రామ పరిధిలో మూల మలుపు వద్ద ప్రమాదవశాత్తు కారు చెట్టును ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. అటువైపుగా వస్తున్న హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ కార్యకర్తల సహాయంతో గాయపడ్డ వారిని 108లో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

ఒకరి ఆత్మహత్య

పాలకుర్తి, మే 13: బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఈసాల తక్కళ్ళపల్లిలో సోమవారం ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ ఆర్ స్వామి తెలిపిన వివరాల ప్రకారం.. బానోతు తిరుపతి(35) భార్య పుట్టింటికి వెళ్లి కొన్ని రోజుల నుంచి తిరిగి రాకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి తమ్ముడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి కూతురు, కుమారుడు ఉన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

పెద్దపల్లి రూరల్, మే 13: పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల గ్రామానికి చెందిన నర్ర రాము(25) చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్ని నెలల క్రితం రాము తండ్రి మృతిచెందగా అప్పటినుంచి మానసిక వేదనకు గురవుతున్నాడు. ఈ నెల 3న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయగా కుటుంబ సభ్యులు పెద్దపల్లి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తరలించగా సోమవారం మృతిచెందాడు. మృతుడి తల్లి రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లక్ష్మణ్‌రావు తెలిపారు.

ఓటర్లకు డబ్బులు పంచిన ఇద్దరిపై కేసు

వీణవంక, మే13: మండలంలోని చల్లూరు, ఎలబాక గ్రామాల్లో ఓటర్లుకు డబ్బులు పంచుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేశారు. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం.. చల్లూరు గ్రామంలో పోలింగ్ బూత్‌లలో ఓటర్లకు డబ్బులు పంచుతున్న బీజేపీ నాయకుడు రామిడి అదిరెడ్డిని ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ వడ్లకొండ ఐలయ్య పట్టుకొని 11వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. ఐలయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎలబాక గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు ఊట్ల దేవయ్య ఓటర్లకు డబ్బులు పంచుతుండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ రామ్‌కుమార్ పట్టుకొని 14 వేల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. రామ్‌కుమార్ ఫిర్యాదు మేరకు దేవయ్యపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ద్విచక్రవాహనం పైనుంచి పడి ఒకరి మృతి

ముస్తాబాద్, మే 13 : మండలంలోని తుర్కపల్లె గ్రామానికి చెందిన అంకని భూమయ్య(56) అనే వ్యక్తి ద్విచక్రవాహనం పైనుంచి పడి మృతి చెందినట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి సోమవారం తెలిపారు. ఎస్సై శేఖర్‌రెడ్డి వివరాల ప్రకారం.. తుర్కపల్లెకు చెందిన అంకని భూమయ్య పొలం వద్దకు వెళ్లి తిరిగి వస్తుండగా ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం పైనుంచి కిందపడి చనిపోయాడు. భూమయ్య కొడుకు అంకని సాయి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కౌన్సిలర్ ఇంట్లో మద్యం పట్టివేత

సిరిసిల్ల టౌన్, మే 13: సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులోని కౌన్సిలర్ గుడ్ల శ్రీనివాస్ ఇంట్లో మద్యం పంచుతుండగా సోమవారం పార్లమెంట్ ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు పట్టుకున్నారు. మున్సిపల్ కౌన్సిలర్ గుడ్ల శ్రీనివాస్(బీఆర్ఎస్) దాదాపు లక్ష రూపాయలు విలువ చేసి మద్యం ఇంట్లో నిలవ చేసినట్లు తెలిసింది. శనివారం రాత్రి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు ఓటు వేయాలంటూ ప్రచారం చేస్తూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తూ మద్యంను పంచుతున్నట్లు అధికారుల దృష్టికి వెళ్లడంతో సోమవారం దాడులు చేశారు. కౌన్సిలర్ గుడ్ల శ్రీనివాస్ ఓటర్లకు మద్యం పంచుతుండగా ఇంట్లోనే పట్టుకున్నారు. అధికారుల దాడిలో రూ. 25వేల విలువ చేసే మద్యం దొరికింది. కౌన్సిలర్ గుడ్ల శ్రీనివాస్‌ను విచారణ జరిపి మద్యానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.

వెల్లువెత్తిన ఓటర్లు

జిల్లాలో పోలింగ్ ప్రశాంతం
-ప్రత్యేకంగా మహిళ మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
-ఓటు హక్కు వినియోగించుకున్న యువ ఓటర్లు
-పలు చోట్ల మొరాయించిన ఈవీఎంలు


జమ్మికుంటలో క్యూ లైన్లలో ఉన్న ఓటర్లు


మొలంగూర్‌లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ బూత్ ఎదుట కూర్చున్న మహిళలు


రేకొండలో ఓటు హక్కును వినియోగించుకున్న చాడ వెంకట్‌రెడ్డి దంపతులు


హుజూరాబాద్‌లో ఓటు వేసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి


కొత్తపల్లిలో ఓటు వేసిన మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు


సింగాపూర్‌లో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రణవ్, కుటుంబసభ్యులు


రజ్వీచమాన్ పోలింగ్ బూత్ వద్ద బారులు తీరిన ఓటర్లు


గుంటూర్‌పల్లి కేంద్రం వద్ద ఓటర్లకు ఆహ్వానం పలుకుతున్న బీఎల్‌వోలు


గన్నేరువరంలో ఈవీఎం మొరాయించడంతో నిరీక్షిస్తున్న ఓటర్లు

కరీంనగర్ రూరల్, మే13: కరీంనగర్ రూరల్ మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం వాతావరణం చల్ల బడటంతో ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకునేందుకు బారులు తీరారు. మండలంలో 68 పోలింగ్ కేంద్రాల్లో 55వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం 280 మంది పోలింగ్ సిబ్బందిని కెటాయించారు. ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బంది పకడ్బంది చర్యలు చేపట్టారు. మండలంలో గుంటూరు పల్లి, నగునూర్ గ్రామాల్లో మహిళ మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా బిఎల్‌ఓలు మహిళ ఓటర్లకు బొట్టుపెట్టి స్వాగతం పలికారు. ఓటు వేసిన అనంతరం మహిళ, పురుష ఓటర్లు అక్కడ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వద్ద ఫోటోలు దిగడానికి ఎగబడ్డారు. నగునూర్ గ్రామంలో మహిళ మోడల్ పోలింగ్ కేంద్రం వద్ద పౌష్టికాహారం అవగాహన కోసం స్టాల్స్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. దివ్యాంగులు, వృద్దుల కోసం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా రవాణా సౌకర్యం ఏర్పాటు చేయగా ఆటోల్లో వచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు వేయడానికి వచ్చిన వృద్దులను, దివ్యాంగులను ఆయా గ్రామ పంచాయతీ సిబ్బంది పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వీల్ ఛైర్‌లో తరలించి ఓటు వేయించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. చేగుర్తిలో 112వ వార్డులో 712 మంది ఓటర్లు ఉండగా ఉదయం 10గంటల ప్రాంతంలో ఓటర్లు ఎవరూ రాక పోవడంతో ఎన్నికల అధికారులు ఓటర్ల కోసం పడిగాపులు కాశారు. బొమ్మకల్ గ్రామంలో రజ్వీచమాన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు వేయడానికి మైనార్టీ మహిళ, పురుష ఓటర్లు బారిగా తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ బలగాలతో పాటు, సీఆర్‌పిఎఫ్ బలగాలు గట్టి నిఘాపెట్టారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడంతో పోలీసులు, ఎన్నికల సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

● **భగత్‌నగర్:** కొత్తపల్లి మండలంలో ఎన్నికల ప్రశాంత వాతారణంలో సాగాయి. కొత్తపల్లి మండలంలోని చింతకుంట పోలింగ్ కేంద్రంలో మాక్ పోలింగ్ కంటే ముందుగానే వివిపాట్‌లో సమస్య తలెత్తంగా అధికారులు అప్రమత్తమై సమస్యను తొలగించి ఎన్నిక సమయానికి మొదలు చేశారు. కొత్తపల్లి పట్టణంలో మున్సిపల్ ఛైర్మన్ రుద్ర రాజు కుటుంబ సభ్యులతో కలిసి తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. కొత్తపల్లి పట్టణంలో 12 వార్డులకు గాను మొత్తం 10,595 ఓట్లకు గాను 7671 ఓట్లు పోలయ్యాయి. మొత్తానికి కొత్తపల్లి మండలంతో పాటు, కొత్తపల్లి పట్టణంలో ఎన్నికలు ప్రశాతంగా ముగిశాయి.

గణేశ్‌నగర్: ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు దానిని సద్వినియోగపరుచుకోవాలని సామజిక కార్యకర్త, జాతీయ యువజన అవార్డు గ్రహీత ఏ.కిరణ్ కుమార్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో కిరణ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి మంకమ్మతోటలోని సిద్దార్థ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటు వేశారు.

పలు చోట్ల మొరాయించిన ఈవీఎంలు

● హుజూరాబాద్: హుజూరాబాద్ నియోజకవర్గంలో సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 6గంటలకు పోలింగ్ ప్రారంభం కాగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పోలీసులు ఓటర్లను క్యూలో ఉండేలా చూశారు. పోలింగ్ స్టేషన్‌కు 200మీటర్ల దూరంలో వివిధ పార్టీల కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. హుజూరాబాద్‌లో రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్‌రావు కుటుంబ సభ్యులు, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, హుజూరాబాద్ మండలం సింగాపూర్‌లో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ దంపతులు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్ కుటుంబ సభ్యులు, వీణవంకలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కుటుంబ సభ్యులు, వీణవంక మండలం హిమ్మత్‌నగర్‌లో మాజీ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్, మాజీ టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను సీపీ అభిషేక్ మొహంతి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలోని పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో 72.69శాతం నమోదైంది.

● **జమ్మికుంట/జమ్మికుంట రూరల్:** జమ్మికుంట మున్సిపాల్టీతో పాటు మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 77పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఏసీపీ శ్రీనివాస్‌జీ, పట్టణ సీఐ వరంగంటి రవి పోలింగ్‌ను పరిశీలించారు. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ పలు గ్రామాల్లో పర్యటించి నాయకులు, కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద వేముల జగన్ అనే వ్యక్తి హనుమాన్ మాల ధరించినట్లుగా దుస్తులు వేసుకోని, సెల్‌ఫోన్‌కు కమలం గుర్తు స్టిక్కర్ వేసుకోని బీజేపికి ప్రచారం చేయడంపై కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, కౌన్సిలర్ శ్రీపతి నరేష్‌లు అభ్యంతరం వ్యక్తం చేశారు. హనుమాన్ మాల ధరిస్తే మెడలో మాల ఏదని ప్రశ్నించారు. దీంతో రెండు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీస్‌లు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

● **సైదాపూర్:** మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని 207 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మోరాయించడంతో అధికారులు అప్రమత్తమై వెంటనే మరొక ఈవీఎంను ఏర్పాటు చేశారు. మండలంలోని సర్వాయిపేట గ్రామంలోని 192 పోలింగ్ బూత్ ఓపీవోగా పనిచేస్తున్న రవికుమార్‌కు అకస్మాత్తుగా అనారోగ్యానికి గురవడంతో అధికారులు 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ పోలింగ్ సరళిని పరిశీలించారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టిష్ట బందోబస్తును నిర్వహించారు. సైదాపూర్: సైదాపూర్ మండలంలో 32,400మంది ఓటర్లు ఉండగా, పార్లమెంట్ ఎన్నికల్లో 78.49శాతం మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు మండల ఎన్నికలాధికారి, తహసీల్దార్ దూళం మంజుల తెలిపారు.

● **శంకరపట్నం:** మండలంలో 52 పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏసీపీ కాశయ్య ఆముదాలపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కేశవపట్నం మోడల్ మహిళా పోలింగ్ కేంద్రం, మెట్‌పల్లి యూత్ మోడల్ పోలింగ్ కేంద్రం, తాడికల్‌లో ఆదర్శ మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. కాగా మొలంగూర్ గ్రామంలో 116వ పోలింగ్ బూత్‌లో దాదాపు 45నిమిషాలు ఈవీఎంలు మోరాయించి పోలింగ్ నిలిచిపోయింది. ఓటర్లు చేసేదేం లేక క్యూలైన్లలో నిలబడలేక మహిళలంతా బూత్ ఎదుట వరండంలో కూర్చొని పడిగాపులు కాశారు. అధికారులు అప్రమత్తమై పనిచేయని ఈవీఎంను తొలగించి మరొక ఈవీఎంను ఏర్పాటు చేసి ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు.

● **ఇల్లందకుంట:** మండలంలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది. మండలంలో 75.05 శాతం ఓటింగ్ నమోదైనట్లు మండల ఎన్నికలాధికారి, తహసీల్దార్ రాణి తెలిపారు. మండలంలోని మర్రివానిపల్లె గ్రామానికి చెందిన 110 సంవత్సరాల మర్రి లచ్చమ్మ అనే వృద్ధురాలు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జడ్పీ ఛైర్‌పర్సన్ కనుమల్ల విజయ ఇల్లందకుంటలో తమ కుటుంబ సభ్యులతో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

● **వీణవంక:** మండలంలో సుమారు 73 శాతం ఓటింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. మండల కేంద్రంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి కుటుంబ సభ్యులు, హిమ్మత్‌నగర్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ దంపతులు ఓటు హక్కు వినియోగించుకున్నారు..

కొలిమికుంట గ్రామంలోని పోలింగ్ బూత్ ను కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు సందర్శించి ఓటింగ్ సరళిని కాంగ్రెస్ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు.

● **గంగాధర:** మండలంలో సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలు ప్రశాం తంగా ముగిశాయి. మధురాన గర్‌లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, బూరుగుపల్లిలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దంపతులు, చర్లపల్లిలో జడ్పిటీసీ పుల్కం అనురాధనర్సయ్య కుటుంబ సభ్యులు ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఒద్యారం పోలింగ్ కేంద్రాన్ని కేంద్ర ఎన్నికల అబ్జర్వర్ అమిత్ కటారియా(ఐఎఎస్) పరిశీలించారు.

● **చిగురుమామిడి:** మండల వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నవాబుపేట, ఉల్లంపల్లి, సుంద రగిరి, చిన్నముల్కనూర్, సీతారాంపూర్ గ్రామాల్లో ఈవీఎంలు కొంత సేపు మెరాయించాయి. రేకొండలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి ఆయన సతీమణి సుగుణ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల బందోబస్తు ఇన్‌చార్జి టాస్క్‌ఫోర్స్ సీఐ బిళ్ల కోటేశ్వర్, ఎస్సై బండి రాజేశ్ ఆధ్వర్యంలో గస్తీ నిర్వహించారు. మండలంలో 77.45 శాతం పోలింగ్ నమోదైంది.

● **మానకొండూర్:** మానకొండూర్ మండలంలో ఎంపీ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలో 1,10,209 పురుషులు, 1,15,314 మహిళలు, ఒక్కరు థర్డ్‌జండర్ ఉన్నారు. కాగా మొత్తం 225524 ఓట్లకు గాను 316 పోలింగ్ కేంద్రాలలో ఓట్లు వేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. మండలంలోని పచ్చునూర్ గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. మానకొండూర్‌లోని బాలుర ఉన్నత పాఠశాలలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు కుటుంబ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీఐ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

● **తిమ్మాపూర్:** మండలంలో ఏర్పాటు చేసిన 57 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. రేణికుంట గ్రామంలో మాక్ పోలింగ్ సమయంలోనే ఓ ఈవీఎం మోరాయించగా అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు. రామకృష్ణకాలనీ గ్రామంలోని 159 పోలింగ్ బూత్‌లో ఉదయం 10.30గంటల సమయంలో సుమారు 10నిమిషాల పాటు ఈవీఎం మోరాయించింది. టెక్నికల్ సిబ్బంది వెంటనే చర్యలు తీసుకున్నారు. అలుగునూర్‌లో 137వ పోలింగ్ బూత్‌లో మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

● **గన్నేరువరం:** మండల కేంద్రం లోని పోలింగ్ బూత్‌లు 182, 190లు, ఖాసింపేట 208 పోలింగ్ బూత్‌ల లోని ఈవీఎం మొరాయించగా గంట ఆలస్యంగా ప్రారంభమైంది. మండల కేంద్రంలోని 190 బూత్‌లోని ఈవీఎం తరచూ సమస్య తలెత్తడంతో కొత్త ఈవీఎంను ఏర్పాటు చేశారు. మండలంలో మొత్తం 18,083 మంది ఓటర్లు ఉండగా 14,580 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు తెలిపారు.

● **రామడుగు:** మండలంలో సోమవారం ఎంపీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 41976 మంది ఓటర్లకు గాను 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వెదిరలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ళ శారద కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.


కేశవపట్నంలో ఓటర్లకు స్వాగతం పలుకుతున్న బీఎల్‌వోలు, వీణవంకలో క్యూ లైన్, తొలిసారి ఓటు వేసిన యువకుడు

● **చొప్పదండి:** మండలంలో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలోని అన్ని గ్రామాలలో ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు హక్కును వినియోగించుకోవడానికి ప్రజలు బారులు తీరారు. మండలంలోని రాగంపేట గ్రామంలోని 123వ నంబర్ పోలింగ్ బూత్‌లో ఈవీఎం మొరాయించగా దాదాపు గంటసేపు పోలింగ్ నిలిచిపోయింది. అనంతరం అధికారులు మిషన్‌లను సరిచేసి పోలింగ్‌ను ప్రారంభించారు. చొప్పదండి జడ్పీ స్కూల్‌లోని పోలింగ్ బూత్‌ను సీపీ అభిషేక్ మెహంతి పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రత ఏర్పాట్లను పరివేక్షించారు.

● **చిగురుమామిడి:** తాము అధికారం లేకున్నా ప్రజల పక్షమే ఉంటామని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లను సోమవారం ఆయన సందర్శించారు. పార్టీ కార్యకర్తలను కలిసి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆయన వెంట ఎంపీపీ కొత్త వినిత-శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ భవాని తదితరులు పాల్గొన్నారు.


వీణవంకలో మహిళా ఓటర్ల క్యూ


జమ్మికుంటలో..


అల్గునూర్‌లో దివ్యాంగురాలిని వీల్ ఛైర్‌లో తీసుకువస్తున్న సిబ్బంది


హుజూరాబాద్‌లో ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే వొడితెల

సీబీఎస్ఈలో మానేరు విద్యార్థులకు అత్యుత్తమ మార్కులు

కరీంనగర్ టౌన్, మే 13: సీబీఎస్ఈ ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో స్థానిక మానేరు సెంట్రల్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో విజయకేతనం ఎగురవేశారని మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి తెలిపారు. పాఠశాలకు చెందిన 76 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 99శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని అన్నారు. 500 మార్కులకు వై.హర్షవర్ధన్ 480 మార్కులు సాధించి 96శాతం మార్కులతో సత్తా చాటాడు. వి.శ్రీజయ 461 మార్కులు, కాజల్ కున్‌వార్ 454, జి.హర్షిని 438, కె.శ్రీఅక్షర 428 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని అన్నారు.

సాంఘికశాస్త్రంలో అత్యధికంగా 99 మార్కులు, తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌లలో 96 మార్కులు, సామాన్యశాస్త్రంలో 95శాతం, గణితంలో 88 మార్కులు, ఐటీలో 99 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఇటీవల ప్రకటించిన పదో తరగతి స్టేట్ సిలబస్ ఫలితాల్లో అద్వితీయ జీపీఏలతో పాటు ఆల్ ఇండియా సేమ్సో ఓలింపియాడ్‌లో జాతీయ స్థాయి ర్యాంకులను కైవసం చేసుకొని ప్రభంజనం సృష్టించినట్లు పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం సీబీఎస్ఈ, స్టేట్ బోర్డు పరీక్షల్లో విద్యార్థులు ఉన్నత స్థానంలో నిలుస్తుండడం ఆనందంగా ఉందని చెప్పారు. విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల మానేరు విద్యాసంస్థల డైరెక్టర్లు కడారి సునీతారెడ్డి, కడారి కృష్ణారెడ్డి, కడారి శ్వేతారెడ్డితో పాటు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

పోలింగ్ సరళిపై బండి సంజయ్ ఆరా

చిగురుమామిడి, మే 13: మండల కేంద్రంలోని పోలింగ్ బూత్‌లను సోమవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ సందర్శించి ఓటింగ్ సరళిని కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. మహిళా ఓటర్లతో, పార్టీ కార్యకర్తలతో, నాయకులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనను ఆదరిస్తున్న ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు.

ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, పెనుకుల సంపత్‌కుమార్, సదాచారి, మధుసూ దన్‌రెడ్డి, అనిత, మంజుల, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చిగురుమామిడిలో ఓటర్లతో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్

సీబీఎస్ఈ ఫలితాల్లో పారమిత విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ టౌన్, మే 13: సీబీఎస్ఈ ప్రకటించిన పది, 12 తరగతి ఫలితాల్లో పారమిత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, అద్భుత విజయాలు సాధించారని పారమిత పాఠశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పదిలో వంద శాతం, 12లో పిసిఎం, పిసిబి ఫలితాల్లో కూడా వంద శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. సీబీఎస్ఈలో ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చూపిన విద్యార్థులను పారమిత విద్యాసంస్థల అధినేత ఈ ప్రసాదరావుతో పాటు, పలువురు డైరెక్టర్లు, ప్రోగ్రాం హెడ్, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు సూచించారు.

సీబీఎస్ఈలో వివేకానంద విద్యార్థుల ప్రతిభ


శ్రేయాంశ్ ద్వివేది | జాహ్నవి దేవి | రేనా రోజ్‌లిన్

కరీంనగర్ టౌన్, మే 13: సీబీఎస్ పది, పన్నెండు తరగతుల పరీక్షా ఫలితాల్లో స్థానిక జగిత్యాల రోడ్‌లోని వివేకానంద రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించి అత్యద్భుత ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రేణుక బలివాడ తెలిపారు. 12వ తరగతిలో 16 మంది విద్యార్థులు పరీక్ష రాయగా అందరూ ఉత్తీర్ణులయ్యారని అన్నారు. 10వ తరగతిలో 600 మార్కులకుగాను వి.రేనారోజ్‌లిన్ 579 మార్కులు, ఓ.జాహ్నవిదేవి 570, శ్రేయాంశ్ ద్వివేది 568, పి.రవికుమార్, పి.అక్షయ్‌లు 567 మార్కులు సాధించి పాఠశాల కీర్తిని ఇనుమడింపజేశారని పాఠశాల ఛైర్మన్ డాక్టర్ సుధాకర్‌రావు పొల్సాని, అకాడమిక్ డైరెక్టర్ టి.లలితకుమారి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.